## ప్రజాజ్యోతి తెలుగు జాతీయ పత్రికకు విలేకరులు కావలెను

కామారెడ్డి జిల్లా వ్యాప్తంగా వార్తల్లో నిర్భయంగా ముందుకు దూసుకుపోతున్న ప్రజాజ్యోతి దినపత్రికకు వివిధ మండలాలకు రిపోర్టర్లు కావలెను. బిచ్కుంద. తాడ్వాయి. లింగంపేట, నస్రుల్లాబాద్, మహమ్మద్‌నగర్, పాల్వంచ, ఎల్లారెడ్డి, భిక్కనూరు మండలాలకు రిపోర్టర్‌లు కావలెను.

ఈ క్రింది నెంబర్ ను సంప్రదించండి.

**9963891967**



జాతీయ తెలుగు దినపత్రిక

# ప్రజాజ్యోతి

ప్రతి అక్షరం ప్రజల కోసం

నిజామాబాద్ కామారెడ్డి

బుధవారం, ఏప్రిల్ 8, 2026 పేజీలు: 4


# జూలై నుండి ఒకే ప్రాంగణంలో మాతా శిశు సంక్షేమ ఆసుపత్రి, మెడికల్ కళాశాల



**కామారెడ్డి ప్రతినిధి ఏప్రిల్ 07. (ప్రజాజ్యోతి)** కామారెడ్డి ప్రభుత్వ జిల్లా ఆసుపత్రిలో కామారెడ్డి శాసన సభ్యులు కాటిపల్లి వెంకట రమణ రెడ్డి మరియు కలెక్టర్, మున్సిపల్ చైర్ పర్సన్ సమక్షంలో మంగళవారం నిర్వహించిన హాస్పిటల్ డెవలప్మెంట్ సొసైటీ సమావేశం నిర్వహించడం జరిగింది. సమావేశంలో కామారెడ్డి జిల్లా కేంద్రంలో పెరుగుతున్న ట్రాఫిక్ రద్దీ దృశ్య, ఇతర సౌకర్యవంతమైన మౌలిక సదుపాలయాల కల్పన కొరకు ప్రభుత్వ డిగ్రీ కళాశాల భూమిలో నూతనంగా నిర్మించిన మెడికల్ కళాశాల భవనంలో ఒకే ప్రాంగణంలో ట్రామా కేర్ సెంటర్, క్రిటికల్ కేర్ సెంటర్, జనరల్ హాస్పిటల్, మాతా శిశు సంక్షేమ ఆసుపత్రి , మెడికల్ కళాశాల లను అందుబాటులోనికి తీసుకురావాలని నిర్ణయించడం జరిగింది. కలెక్టర్ ఛైర్మెన్ గా హాస్పిటల్ డెవలప్మెంట్ సొసైటీ. నిర్ణయం మేరకు కమిటీ ఏర్పాటు చేసి జులై నుండి ఆగస్టు లోగా అన్ని విభాగాలు నూతన ప్రాంగణంలో అందుబాటులోకి తీసుకు రావాలని నిర్ణయించారు.

## ఉగ్రవాయి హత్య కేసు

# ఛేదన

-ఇద్దరు నిందితులు అరెస్ట్ రిమాండ్‌కు తరలింపు
- వివాహేతర సంబంధమే హత్యకు కారణం దేవునిపల్లి పోలీసుల చాకచక్యం
- ఏఎస్పీ బి. చైతన్య రెడ్డి




## పాత కక్ష్యలతో ఘర్షణ... యువకుడి

# దారుణ హత్య



మెండోరా:ఏప్రిల్ /07 (ప్రజా జ్యోతి) మెండోరా మండలంలోని పోచంపాడ్ గ్రామంలో కత్తిపోట్ల ఘటన కలకలం రేపింది. పాత కక్ష్యల నేపథ్యంలో జరిగిన ఘర్షణలో యువకుడు మృతి చెందాడు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం,

# హామీల అమలులో కాంగ్రెస్ ప్రభుత్వం విఫలం

## సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి రమేష్ బాబు



**ప్రజా జ్యోతి .బోధన్ ఏప్రిల్ 07..** సిపిఎం పార్టీ బోధన్ ఏరియా కమిటీ ఆధ్వర్యంలో సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ అంబేద్కర్ చౌరస్తా నుంచి సబ్ కలెక్టర్ కార్యాలయం వరకు ర్యాలీ చేపట్టి ధర్నా చేసి ఏఓ వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి రమేష్ బాబు మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన హామీలను

# కామారెడ్డి లో జరుగుతున్న కేపీఎల్ వేదికగా సైబర్ నేరాలపై అవగాహన కార్యక్రమం

## - సైబర్ భద్రతపై సూచనలు 1930 హెల్ప్‌లైన్ వినియోగించండి




**కామారెడ్డి ప్రతినిధి ఏప్రిల్ 07. (ప్రజాజ్యోతి)**
కామారెడ్డి జిల్లాలో నిర్వహిస్తున్న కామారెడ్డి ప్రీమియర్ లీగ్ (కేపీఎల్) క్రీడా వేదికగా జిల్లా పోలీస్ శాఖ ఆధ్వర్యంలో మంగళవారం సైబర్ క్రైమ్ అవగాహన కార్యక్రమం నిర్వహించబడింది. ఈ కార్యక్రమం ద్వారా టోర్నమెంట్‌లో పాల్గొంటున్న క్రీడాకారులు మరియు యువతను ఆన్‌లైన్ మోసాల పట్ల చైతన్యపరచడమే ప్రధాన లక్ష్యంగా అధికారులు తెలిపారు. జిల్లా సైబర్ క్రైమ్ విభాగం (డి4 సి) ఎస్సై నరేష్ కార్యక్రమాన్ని నిర్వహించి, సైబర్ నేరగాళ్లు అనుసరిస్తున్న వినూత్న మరియు ఆధునిక మోసపూరిత పద్ధతుల గురించి ఆటగాళ్లకు వివరించారు.ముఖ్యంగా క్రికెట్ బెట్టింగ్ యాప్‌లు, ఆన్‌లైన్ గేమింగ్ స్కామ్‌లు, ఇన్‌స్టంట్ లోన్ యాప్‌ల వల్ల కలిగే ప్రమాదాలు, అలాగే సోషల్ మీడియా మోసాలు, సైబర్ స్టాకింగ్, పార్ట్‌టైమ్ జాబ్స్ పేరిట జరిగే పెట్టుబడి మోసాలు, "డిజిటల్ అరెస్ట్" వంటి అంశాలపై అవగాహన కల్పించారు. తెలియని వ్యక్తుల నుండి వచ్చే ఏపీకే ఫైల్స్‌ను డౌన్‌లోడ్ చేయడం ద్వారా మొబైల్ డేటా చోరీకి గురయ్యే ప్రమాదం ఉందని హెచ్చరించారు.
ఆన్‌లైన్ ప్లాట్‌ఫారమ్‌లను వినియోగించే ప్రతి ఒక్కరూ అప్రమత్తంగా ఉండాలని, అపరిచితుల నుండి వచ్చే సందేశాలు, లింక్‌లను ధృవీకరించకుండా స్పందించవద్దని అధికారులు సూచించారు. వ్యక్తిగత బ్యాంకింగ్ వివరాలు, పాస్‌వర్డ్‌లు, ఓటీపీ లను ఎట్టి పరిస్థితుల్లోనూ ఎవరికీ షేర్ చేయకూడదని స్పష్టం చేశారు. అనుమానాస్పద కాల్స్ లేదా ఆఫర్‌లకు దూరంగా ఉండటం ద్వారా మోసాలను నివారించవచ్చని తెలిపారు. ఏదైనా సైబర్ మోసం జరిగిన వెంటనే బాధితులు ఆలస్యం చేయకుండా సైబర్ క్రైమ్ హెల్ప్‌లైన్ నంబర్ 1930కు కాల్ చేయాలని లేదా సంబంధిత వెబ్‌సైట్‌లో ఫిర్యాదు చేయాలని సూచించారు.ఈ కార్యక్రమంలో జిల్లా సైబర్ క్రైమ్ విభాగం ఎస్సై నరేష్, పీసీ ప్రవీణ్ పాల్గొని క్రీడాకారుల సందేహాలను నివృత్తి చేశారు.

# కాలభైరవ స్వామిని దర్శించుకున్న ఆర్డీవో



**రామారెడ్డి ఫిబ్రవరి 07 (ప్రజా జ్యోతి)**
శ్రీ కాలభైరవ స్వామి దేవస్థానం ఇసనపల్లి- రామారెడ్డి లో వెలసిన పవిత్రమైన పుణ్యక్షేత్రం కాలభైరవ స్వామి ఆలయంలో కామారెడ్డి ఆర్డిఓ గిరి.ఆలయ సిబ్బంది పూర్ణకుంభంతో ఆహ్వానించి స్వామివారికి ప్రత్యేక పూజలు చేయడం జరిగింది. తదుపరి ఆలయ విశిష్టతను వివరించి తీర్థప్రసాదాలు సన్మాన కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఆలయ కార్యనిర్వాహణాధికారి ప్రభు రాంచంద్రం గుప్తా, జూనియర్ అసిస్టెంట్ లక్ష్మణ్, ఆలయ పూజారి శ్రీనివాస్ శర్మ, మణిశర్మ, సిబ్బంది నాగరాజు, భరత్, రెవెన్యూ ఇన్స్పెక్టర్ రవికాంత్, జిపిఓ దుర్గాప్రసాద్, ఆయా గ్రామాల జిపిఓలు, రెవెన్యూ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ఐవిఎఫ్ ఆధ్వర్యంలో భగవద్గీత శ్లోకాల పఠనంలో బంగారు పతకాలు సాధించిన వారికి సన్మానం

## - గీతా జ్ఞానం ప్రపంచంలోని ప్రతి ఒక్కరికి అవసరం
## - పాఠశాల స్థాయి నుండి గీతా జ్ఞానాన్ని విద్యార్థులకు నేర్పించాలి




**కామారెడ్డి ప్రతినిధి ఏప్రిల్ 07. (ప్రజాజ్యోతి)**
ఇంటర్నేషనల్ వైశ్య ఫెడరేషన్ ఐవిఎఫ్ కామారెడ్డి జిల్లా విభాగం ఆధ్వర్యంలో కల్కి ఆలయంలో భగవద్గీత పారాయణ మహా యజ్ఞంలో భాగంగా సంపూర్ణ భగవద్గీత 18 అధ్యాయనాలు,700 ల లను కంఠస్థం చేసి శ్రీ గీతా పరివార్ ఆధ్వర్యంలో నిర్వహించబడిన భగవద్గీత పోటీ పరీక్షల్లో బంగారు పతకాలు సాధించిన 13 మందికి సన్మాన కార్యక్రమం నిర్వహించడం జరిగింది.
ఈ సందర్భంగా ఐవిఎఫ్ సేవాదళ్ రాష్ట్ర చైర్మన్ డాక్టర్ బాలు,జిల్లా అధ్యక్షులు ఎర్రం చంద్రశేఖర్ మాట్లాడుతూ భగవద్గీత జ్ఞానం ప్రతి ఒక్కరికి అవసరమే అని మానవుడు ఎదుర్కొంటున్న ఎన్నో సమస్యలకు పరిష్కారం దీని ద్వారా లభిస్తుందని, ఉన్నత విలువలతో కూడుకున్న వ్యక్తుల నిర్మాణం జరగాలంటే ప్రతి ఒక్కరూ భగవద్గీత పట్టణం చేయాలని అన్నారు. కామారెడ్డి జిల్లా కేంద్రంలో 13 మంది భగవద్గీత పరీక్షల్లో బంగారు పతకాలు సాధించడం దేశానికే గర్వకారణమని అన్నారు, ప్రతి పాఠశాలలో భగవద్గీత శ్లోకాలను విద్యార్థులకు నేర్పించే విధంగా ప్రభుత్వము చర్యలు తీసుకోవాలని కోరారు.సన్మాన గ్రహీతలు డాక్టర్ రాధా విజయలక్ష్మి దేవరకొండ, నంగునూరు సులోచన,లీలావతి రాజు,అందె శ్రీదేవి,పడిగల రమాదేవి,దువ్వల మమత, దువ్వల కుశాల్,యేల్లంకి పల్లవి, దోమకొండ ప్రేమలత,పార్శి విజయ్,లాబిశెట్టి పద్మ,బార్ల రాధ, బార్ల ఆర్య లను పూలమాల శాలువా,ప్రశంస పురస్కారంతో సన్మానించడం జరిగింది. ఈ కార్యక్రమానికి సహకరించిన కొవూరి భూమేష్ రమ దంపతులకు ఐవిఎఫ్ తరఫున అభినందనలు తెలియజేశారు.

# బీరప్ప కామరతి కళ్యాణ మహోత్సవం





**రామారెడ్డి ఏప్రిల్ 07 (ప్రజా జ్యోతి)**
రామారెడ్డి మండల కేంద్రంలోని పోసానిపేట గ్రామంలో కొనసాగుతున్న శ్రీ బీరప్ప స్వామి కామరతి కళ్యాణం మహోత్సవం లో భాగంగా మంగళవారం గ్రామం లో హనుమాన్ టెంపుల్ వద్ద జోగు వేషాలు, ఎల్లమ్మ కళాబృందం తో కథ చెప్పడం జరిగింది. ఇందులో భాగంగా పోసానిపేట్ కురుమ కులస్తులు, గ్రామస్తులు, వివిధ గ్రామాల నుంచి భారీగా వచ్చిన భక్తులు సాంస్కృతిక కార్యక్రమాలను విజయవంతం చేశారు. ఇందులో భాగంగా విగ్రహ దాత నా రెడ్డి శ్రీనివాస్ రెడ్డి మరియు అన్నదాన కార్యక్రమానికి రైస్ మిల్ నారాయణ పదివేల రూపాయలు అందజేయడం జరిగింది.తదుపరి పోసానిపేట్ కురుమ కులస్తుల ఆధ్వర్యంలో గణంగా సన్మానం చేయడం జరిగింది.

# మహిళా డిగ్రీ కళాశాలలో ఘనంగా వీడ్కోలు

## -వీడ్కోలు పార్టీలో అలరించిన సంస్కృత నృత్యాలు
## -స్టెప్పులేసిన చిన్నారులు ఆటపాటలతో అలరించిన వీడ్కోలు
## -గెలుపొందిన వారికి కిరిటాల తో సత్కరించిన ప్రిన్సిపల్




**సదాశివనగర్, ఏప్రిల్ 07 (ప్రజాజ్యోతి)**
తెలంగాణ సాంఘిక సంక్షేమ మహిళ డిగ్రీ కళాశాల మర్కల్ గ్రామం నందు ప్రిన్సిపల్ డాక్టర్ శోభారాణి. అధ్యక్షతన ఘనంగా వీడ్కోలు పార్టీ నిర్వహించారు.కళాశాల ప్రిన్సిపల్ శోభారాణి మాట్లాడుతూ డిగ్రీ ప్రథమ, ద్వితియ సంవత్సర విద్యార్థులు, తృతీయ సంవత్సరం చదువుతున్న విద్యార్థులకు ఘనంగా వీడ్కోలు పలికారు. ఈ కార్యక్రమం లో భాగంగా విద్యార్థులంతా ఎంతో ఉత్సాహంతో ఆట పాటలతో అలరించారు. కళాశాల ఆవరణలో నిర్వహించిన కార్యక్రమంలో మిస్ ఫేర్ వెల్ పోటీలో మిస్ ఫేర్ వెల్ గా ఐ. శ్రీజ, మిస్ టాలెంట్ గా కృష్ణవేణి, మిస్ స్టైలిష్ గా నవనీత.
మరియు డి. కృష్ణవేణి లు గెలుపొందారు. వీరిని కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ సి. శోభారాణి కిరీటం తో సత్కరించారు. 2026-27 వార్షిక పరీక్షలు బాగా రాసి ఉన్నంత శిఖరాలను అధిరోహించాలన్నారు. ఈ కార్యక్రమం లో వైస్ ప్రిన్సిపాల్ ఎస్. కృష్ణవేణి,కల్చరల్ కమిటీ కో ఆర్డినేటర్ గాయత్రీ. రమ్య. అధ్యాపక బృందం, విద్యార్థులు పాల్గొన్నారు.



# ఏఎన్ఎం లకు వరల్డ్ హెల్త్ డే ప్రోగ్రాం అవార్డు

**రామారెడ్డి ఏప్రిల్ 07 (ప్రజా జ్యోతి)**
రామారెడ్డి మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య వైద్య కేంద్రంలోని ఏఎన్ఎంలు వరల్డ్ హెల్త్ డే ప్రోగ్రాం హైదరాబాద్ రవీంద్ర భారతిలో రాష్ట్రస్థాయి విజయం సాధించినందుకు ఏఎన్ఎంలు పద్మ, మంజుల వీరికి ఘనంగా అభినందనలు తెలిపిన డాక్టర్ సురేష్ ఈ కార్యక్రమంలో వైద్య సిబ్బంది, ఆశ వర్కర్లు తదితరులు పాల్గొన్నారు.





# చద్మల్ తాండలో ఉచిత వైద్య శిబిరం ప్రారంభం




**గాంధారి, ఏప్రిల్ 07(ప్రజాజ్యోతి )**
గాంధారి మండలంలోని చద్మల్ తాండ గ్రామ పంచాయతీలో మల్లారెడ్డి నారాయణ హాస్పిటల్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఉచిత మెడికల్ హెల్త్ క్యాంపును మంగళవారం సర్పంచ్ బస్సి దేవి సింగ్ ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి ఉప సర్పంచ్ అంగోత్ ప్రవీణ్ నాయక్ పాల్గొన్నారు .ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, రోజురోజుకు ఎండల తీవ్రత పెరుగుతున్న నేపథ్యంలో ప్రజలు అనారోగ్య సమస్యలకు గురయ్యే అవకాశాలు ఉన్నాయని పేర్కొన్నారు. ముఖ్యంగా వృద్ధులు, చిన్నపిల్లలు ఎండల ప్రభావం నుంచి జాగ్రత్తగా ఉండాలని సూచించారు. తగినంత నీరు తాగడం, అవసరం లేకుండా ఎండలో తిరగకపోవడం వంటి సూచనలు చేశారు. శిబిరంలో గ్రామ ప్రజలకు వైద్య పరీక్షలు నిర్వహించి, అవసరమైన వారికి ఉచితంగా మందులు అందజేశారు. కార్యక్రమంలో పెంటయ్య నాయక్, అమర్ సింగ్ నాయక్, ప్రేమ్ సింగ్ నాయక్, పంచాయతీ కార్యదర్శి ఓంకార్ గౌడ్, జీపీఓ గంగారాం, కారోబార్ దౌలత్ రామ్, మాలోత్ దేవి, అంగోత్ ధన్ సింగ్, అమర్ సింగ్ భగత్, బిచ్య, రంజిత్, గోవిందు, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# టి జి ఆర్ జె సి (సెట్-2026) ప్రవేశ పరీక్షకు దరఖాస్తుల ఆహ్వానం

**మెండోరా:ఏప్రిల్ /07 (ప్రజా జ్యోతి):**
తెలంగాణ గురుకుల విద్యాలయాల సంస్థ ఆధ్వర్యంలో నిర్వహించబడుతున్న టిజిఆర్జెసి సెట్ -2026 ప్రవేశ పరీక్షకు దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు టీజీఆర్ఎస్ జూనియర్ కాలేజీ (బాయ్స్), పోచంపాడ్ ప్రిన్సిపాల్ మహిపాల్ రెడ్డి తెలిపారు. 2026-27 విద్యాసంవత్సరానికి ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరంలో ఎంపీసీ, బైపిసి గ్రూపుల్లో ప్రవేశాల కోసం ఈ పరీక్షను మే 03న నిర్వహించనున్నట్లు ఆయన పేర్కొన్నారు. ఆన్‌లైన్ దరఖాస్తుల స్వీకరణ మార్చి 16 నుండి ఏప్రిల్ 15 వరకు కొనసాగుతుందని, ఆసక్తి గల విద్యార్థులు అధికారిక వెబ్‌సైట్ ద్వారా దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. దరఖాస్తు ఫీజు రూ.200గా నిర్ణయించారు.ప్రస్తుతం 10వ తరగతి చదువుతున్న విద్యార్థులందరూ ఈ ప్రవేశ పరీక్షకు అర్హులని, ప్రతి విద్యార్థి తప్పనిసరిగా దరఖాస్తు చేసుకుని ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ప్రిన్సిపాల్ విజ్ఞప్తి చేశారు.గురుకుల విద్యాసంస్థలు నాణ్యమైన విద్యతో పాటు ఉత్తమ వసతులు, పోటీ పరీక్షలకు అనుకూలమైన వాతావరణాన్ని కల్పిస్తున్నందున గ్రామీణ, పట్టణ ప్రాంతాల విద్యార్థులు ఈ అవకాశాన్ని




వినియోగించుకోవాలని ఆయన కోరారు.మరిన్ని వివరాల కోసం అధికారిక వెబ్‌సైట్‌ను సందర్శించవచ్చు లేదా సమీప గురుకుల జూనియర్ కాలేజీని సంప్రదించవచ్చు.

# ఆటోనగర్లో రేషన్ షాప్ ఓపెనింగ్ చేసిన కౌన్సిలర్ లక్ష్మీరామ్మూర్తి..

**ప్రజా జ్యోతి బోధన్ ఏప్రిల్ 7.**
బోధన్ పట్టణంలో ఆటోనగర్లో రేషన్ షాప్ ఓపెన్ చేసిన కౌన్సిలర్ లక్ష్మీ రామ్మూర్తి బోధన్ శాసనసభ్యుడు పొద్దుటూరు సుదర్శన్ రెడ్డి ఎలక్షన్ను ముందు ఇచ్చిన మాట ప్రకారం బోధన్ పట్టణంలోని ఒకటో వార్డు ఆటోనగర్లో ఈరోజు రేషన్ షాప్ కౌన్సిలర్ లక్ష్మీ రామ్మూర్తి చేతుల మీదుగా ఓపెనింగ్ చేయడం జరిగింది. ఎమ్మెల్యే గారు చెప్పిన మాట ప్రకారం ఆటోనగర్లో రేషన్ షాప్ ఓపెన్ చేసిన అనంతరం ప్రజలు సంతోషం వ్యక్తం చేశారు.
ఇట్టిరేషన్ డీలర్ షాపు నంబర్. 1814043. ఆటోనగర్ లో ఓపెనింగ్ కి డీలర్ రత్నకుమారి దాసయ్య మరియు ఇంద్రకరణ్ వార్డు ప్రజలు పెద్ద మొత్తంలో రావడం అలాగే ప్రతినెల రెండు రోజులు. ఆటోనగర్లో రేషన్ షాప్ బియం ఇవ్వడం జరుగుతుంది కౌన్సిలర్ మాట్లాడుతూ మా ప్రభుత్వం పని చేసే ప్రభుత్వమని ఇచ్చిన మాట కోసం కట్టుబడి ఉండి పని చేస్తామని గత ప్రభుత్వం లాగా మాట తప్పే ప్రభుత్వం కాదని రాష్ట్ర ప్రభుత్వ సలహాదారులు



ఇచ్చిన మాట ప్రకారం ఈరోజు బోధన్ ఒకటో వార్డు ఆటోనగర్లో రేషన్ షాప్ ఓపెనింగ్ చేయడం జరిగిందని వార్డు కౌన్సిలర్ లక్ష్మీ రామ్మూర్తి అన్నారు





# గురువుకు నివాళులు...

## కిడ్స్ పార్క్ పాఠశాలలో విషాద వాతావరణం

నిజామాబాదు రూరల్: ఏప్రిల్, 7 (ప్రజా జ్యోతి )
నిజామాబాద్ జిల్లా సిరికొండ మండల కేంద్రంలోని కిడ్స్ పార్క్ పాఠశాలలో విషాద వాతావరణం నెలకొంది. పాఠశాల కరస్పాండెంట్ జాకీర్ హుస్సేన్ చిత్రపటానికి ఉపాధ్యాయులు, సిబ్బంది పూలమాలలు వేసి ఘనంగా నివాళు లర్పించారు.నెల రోజుల క్రితం అనారోగ్యంతో కన్నుమూసిన ఆయన సేవలను స్మరించుకుంటూ హెడ్మాస్టర్ ఆసిఫ్, ఉపాధ్యాయులు, విద్యార్థులు భావోద్వేగానికి లోనయ్యారు. పేద విద్యార్థుల భవిష్యత్తు కోసం అంకితభావంతో సేవలందించిన గురువును కోల్పోవడం పాఠశాల కుటుంబానికి తీరని లోటుగా మారిందని వారు కన్నీటి పర్యంతమయ్యారు.

# గండివేట్‌లో 'కామన్ సర్వీస్ సెంటర్' ప్రారంభం




**గండివేట్, ఏప్రిల్ 07(ప్రజాజ్యోతి )**
గ్రామస్తులకు ప్రభుత్వ సేవలను మరింత చేరువ చేస్తూ గాంధారి మండలం లోని గండివేట్ లో నూతనంగా ఏర్పాటు చేసిన కామన్ సర్వీస్ సెంటర్ ను జిల్లా సహకార అధికారి రామ్మోహన్ ఘనంగా ప్రారంభించారు. ముధోలి ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ఆధ్వర్యంలో ఈ కేంద్రాన్ని ఏర్పాటు చేశారు.
ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, గ్రామీణ ప్రాంత ప్రజలు, రైతులు వివిధ ప్రభుత్వ పథకాలు మరియు ఆన్‌లైన్ సేవల కోసం దూర ప్రాంతాలకు వెళ్లాల్సిన అవసరం లేకుండా, అన్ని సేవలను ఒకే చోట పొందేందుకు ఈ కేంద్రం ఎంతగానో దోహదపడుతుందని పేర్కొన్నారు. ప్రజలందరూ ఈ సదుపాయాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు.ఈ కార్యక్రమంలో మానిటరింగ్ అధికారి కె. సురేష్, సర్పంలు, కార్యదర్శి కృష్ణారెడ్డి, రమేష్‌తో పాటు సిబ్బంది మరియు స్థానిక రైతులు తదితరులు పాల్గొన్నారు.

# ఊట్పల్లి గ్రామంలో ఆరోగ్య శిబిరం...



**ప్రజా జ్యోతి.బోధన్ ఏప్రిల్ 07..**
బోధన్ మండలంలోని ఊట్పల్లి గ్రామంలో గల పల్లె దవఖాన ఆధ్వర్యంలో ఆరోగ్య శిబిరం నిర్వహించారు. గ్రామ పంచాయతీ పారిశుద్ధ కార్మికుల కోసం ఏర్పాటు చేసిన ఈ హెల్త్ చెక్ అప్ క్యాంపును ఏఎన్ఎం సరస్వతి, ఆశా వర్కర్ సుజాత చేపట్టారు. మంగళవారం చేపట్టిన ఈ శిబిరంలో కార్మికులకు రక్త పరీక్షలు, బీపీ, షుగర్, థైరాయిడ్ వంటి పలు వైద్య పరీక్షలు చేశారు. అలాగే తీవ్ర ఎండల్లో పనిచేస్తున్న కార్మికులకు వడదెబ్బ నుంచి ఎలా రక్షించుకోవాలో అవగాహన కల్పించారు. అవసరమైన జాగ్రత్తలను సూచిస్తూ ఉచితంగా మందులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో జీపీ కార్మిక సభ్యులు సాయిలు, పోలు, హనుమంతు, కిరణ్ పాల్గొన్నారు.

# ఎస్సీకార్పొరేషన్ ఆన్లైన్ దరఖాస్తులకు గడువు 8వ తేదీ వరకు



**నిజామాబాద్ రూరల్: ఏప్రిల్, 7 (ప్రజా జ్యోతి)**
ఎస్సీ కార్పొరేషన్‌కు సంబంధించిన ఆన్‌లైన్ దరఖాస్తుల చివరి తేదీ 08-04-2026 అని సిరికొండ మండల పరిషత్ అభివృద్ధి అధికారి కె.ఆర్ మనోహర్ రెడ్డి తెలిపారు. అర్హులైన ఎస్సీఅభ్యర్థులు గడువులోగా ఆన్‌లైన్ దరఖాస్తు ప్రక్రియను పూర్తి చేసుకోవాలని సూచించారు.అలాగే, పూర్తి చేసిన దరఖాస్తులను 09-04-2026 ఉదయం 11:00 గంటల వరకు సిరికొండ మండల ప్రజా పరిషత్ కార్యాలయం లో సమర్పించవచ్చని పేర్కొన్నారు. గడువు తర్వాత వచ్చే దరఖాస్తులు ఎట్టి పరిస్థితుల్లోనూ స్వీకరించబడవని ఆయన స్పష్టం చేశారు.